సోమవారం 23, డిసెంబర్ 2024


https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




# సాహో దేవాన్ష్!

## వేగం, వ్యూహం, విజయం - చెలరేగిన చిచ్చర పిడుగు

## చదరంగ వేదికపై చెరగని ముద్ర

- ప్రపంచ రికార్డు సాధించిన సీఎం చంద్రబాబు మనవడు
- 'వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్ - 175 పజిల్స్' వరల్డ్ రికార్డు కైవసం
- వ్యూహాత్మకమైన ఆటతీరు, అబ్బురపరిచే ప్రదర్శన
- లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుండి అధికారిక ధృవీకరణ
- దేవాన్ష్‌కే కాదు..దేశానికీ గర్వకారణం: మంత్రి లోకేష్

2


WORLD BOOK OF RECORDS
LONDON
CERTIFICATE
Master Devaansh Nara
Hyderabad, Telangana
India
INTERNATIONAL EDITION
UID No. : WIX33698
WORLD BOOK OF RECORDS

పువ్వు పుట్టగానే పరిమళించింది. తెలుగునేల పరవశించింది. పట్టుమని పదేళ్ళైనా నిండని పసి(డి) ప్రాయం.. అయితే ఏంటీ అన్నట్లు మెదడు పాదరసంలా పని చేసే మేధావుల మేధస్సుకే పరీక్ష పెట్టే చదరంగ వేదికపై చిచ్చర పిడుగులా చెలరేగిపోయాడు. ప్రపంచ రికార్డును ఇట్టే కొల్లగొట్టేశాడు. తెలుగుతేజమై ప్రపంచ వేదిక మీద మెరుపు తీగలా మెరిశాడు. ఇటు తాత, సీఎం చంద్రబాబు, అటు తండ్రి, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలపాలనే తపనతో అహరహం పాటు పడుతున్న తరుణంలో ఆ ఇద్దరికీ గొప్ప ఉపశమనం, అంతులేని ఆనందాన్ని కలిగించిన బాల మేధావి నారా దేవాన్ష్. వేగం, వ్యూహం, విజయం ఫార్ములాగా బరిలోకి దిగి చదరంగం (చెస్)లో వేగవంతంగా పావులు కదపడంలో ప్రపంచ రికార్డు సాధించాడు. తొమ్మిదేళ్ల నారా దేవాన్ష్ వ్యూహాత్మక ఆటతీరుతో "వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్ - 175 పజిల్స్"లో తెలుగు పతాకాన్ని అంతర్జాతీయ వేదికపై రెపరెపలాడించాడు. ఈ మేరకు ప్రతిష్ఠాత్మకమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ నుండి అధికారిక ధృవీకరణను అందుకున్నాడు.

## నా చిన్న గ్రాండ్ మాస్టర్.. సెభాష్!

దేవాన్ష్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు

2

## పట్టుదలతో సాధించాడు.. డటీజ్ దేవాన్ష్

- ప్రపంచ రికార్డుపై మాతృమూర్తి బ్రాహ్మణి స్పందన

## రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి



- చంద్రబాబు పాలనలో ప్రజలకు అన్నీ మంచిరోజులే
- నారా కుటుంబం ప్రజల సొమ్ము ఎన్నడూ ఆశించదు
- మహిళలు మహా శక్తిగా ఎదగాలన్నదే నా కోరిక
- వారి ఆర్థిక స్వావలంబనకు అన్ని చర్యలు తీసుకుంటాం
- ప్రతి మూడు నెలలకూ వస్తా.. మీకు అండగా ఉంటా
- 4వ రోజు కుప్పం పర్యటనలో మహిళలతో ముఖాముఖీలో నారా భువనేశ్వరి

3



## సీఎం భద్రతలో సమూల మార్పులు

- భారీ భద్రత, హడావుడికి దూరం
- చంద్రబాబు నివాసంలో అటానమస్ డ్రోన్లతో భద్రత
- సాంకేతిక సాయంతో సిబ్బంది భారీగా తగ్గింపు
- జగన్‌తో పోలిస్తే ఐదో వంతు సిబ్బందితోనే చంద్రబాబుకు భద్రత
- పర్యటనల్లోనూ అనవసర ఆంక్షలు వద్దని సీఎం ఆదేశం
- ప్రజలు, పార్టీ కార్యకర్తలను తనకు దూరం చేసేలా బందోబస్తు ఉండొద్దని ముఖ్యమంత్రి స్పష్టీకరణ
- ప్రజలకు అసౌకర్యం లేకుండా మరింత సరళీకృతం

4

## దుబాయ్‌లో కన్నుల పండువగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం

పాల్గొన్న ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్థన్, ఎమ్మెల్యే ఆరిమిల్లి

6



## ఢిల్లీలో టీడీపీ తొలి సభ్యత్వ డ్రైవ్‌కి.. అద్భుత స్పందన

- భారీగా హాజరైన ప్రవాసులు
- అధినేత చంద్రబాబు దార్శనికతకు, సమర్థతకు నిదర్శనం

5

## పారిపోయావా పేర్ని నానీ

- బయటకురా మాట్లాడుకుందాం
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న

6

## కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య

జనవరి ఒకటి నుంచి ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు : మంత్రి అచ్చెన్నాయుడు

5

# సాహో దేవాన్ష్!



- వేగం, వ్యూహం, విజయం
- చెలరేగిన చిచ్చర పిడుగు
- చదరంగ వేదికపై చెరగని ముద్ర
- ప్రపంచ రికార్డు సాధించిన సీఎం చంద్రబాబు మనవడు
- 'వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్ - 175 పజిల్స్' వరల్డ్ రికార్డు కైవసం
- వ్యూహాత్మకమైన ఆటతీరు, అబ్బురపరిచే ప్రదర్శన
- లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుండి అధికారిక ధృవీకరణ
- దేవాన్ష్‌కే కాదు.. దేశానికీ గర్వకారణం: మంత్రి లోకేష్

అమరావతి(చైతన్యరథం): సీఎం చంద్రబాబు మనవడు, మంత్రి నారా లోకేష్ తనయుడు దేవాన్ష్ చదరంగం (చెస్)లో వేగవంతంగా పావులు కదపడంలో ప్రపంచ రికార్డు సాధించాడు. 9 ఏళ్ల నారా దేవాన్ష్ వ్యూహాత్మక ఆటతీరుతో "వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్ - 175 పజిల్స్" ప్రపంచ రికార్డును కైవసం చేసుకున్నాడు. ఈ మేరకు ప్రతిష్టాత్మకమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ నుండి అధికారిక ధృవీకరణను అందుకున్నాడు. దీనిపై నారా కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది. వ్యూహాత్మకమైన ఆటతీరు, అబ్బురపరిచే ప్రదర్శనతో చెస్ బాల మేధావి నారా దేవాన్ష్ "చెక్‌మేట్ మారథాన్" పేరుతో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఒకదాని తరువాత మరోటిగా సవాలు చేసే 175 చెక్‌మేట్ పజిల్స్ క్రమాన్ని పరిష్కరించి దేవాన్ష్ ఈ రికార్డ్ సాధించాడు. ఈ క్రమంలో 175 సంక్లిష్టమైన చెస్ పజిల్స్‌ను పరిష్కరించటంలో దేవాన్ష్ అద్భుతమైన వేగాన్ని ప్రదర్శించాడు. ప్రపంచ ప్రసిద్ధ చెస్ సంకలనాల నుండి ఎంపిక చేసిన 5334 సమస్యల సవాళ్లను ధైర్యంగా స్వీకరించి, అత్యంత క్రమబద్ధంగా విజయం సాధించాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ మార్గదర్శకత్వంతో దేవాన్ష్ ఈ రికార్డును సాధించగలిగాడు.

## మరో 2 రికార్డులు కూడా దేవాన్ష్ సొంతం

**ఇదిలావుండగా ఈ ఘనతకు తోడు ఇటీవల దేవాన్ష్ మరో రెండు ప్రపంచ రికార్డులను కూడా సాధించాడు.**

**అతను 7 డిస్క్ టవర్ ఆఫ్ హనోయిని కేవలం 1 నిమిషం 43సెకన్లలో పూర్తి చేసాడు.**

**9 చెస్ బోర్డ్‌ల అమరికను కేవలం 5 నిమిషాల్లో పూర్తిచేశాడు. మొత్తం 32 ముక్కలను వేగవంతంగా సరైన స్థానాల్లో ఉంచాడు.**

## పట్టుదల, కృషి ఉంటే..

దేవాన్ష్ ప్రపంచ రికార్డు ప్రయత్నాలను న్యాయనిర్ణేతలు, లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టుదల, కృషి ద్వారా బాలలు తమ కలలను సాధించవచ్చని దేవాన్ష్ నిరూపించాడు. ఇది భారతీయ పిల్లల అపారమైన ప్రతిభకు, వారిలో దాగివున్న అత్యుత్తమ నైపుణ్యాలకు మచ్చుతునక. సరైన ఎక్స్‌పోజర్, మార్గదర్శకత్వంతో ప్రతిభ గల పిల్లలు ప్రపంచ వేదికపై అద్భుతాలు సృష్టిస్తారని దేవాన్ష్ సాధించిన ఈ రికార్డ్ నిరూపించింది.

## దేవాన్ష్ మెరుపు వేగాన్ని కళ్లారా చూశాను: మంత్రి లోకేష్



పిన్నవయసులో తనయుడు దేవాన్ష్ సాధించిన ఈ విజయంపై తండ్రి లోకేష్ స్పందిస్తూ... దేవాన్ష్ లేజర్ షార్ప్ ఫోకస్‌తో శిక్షణ పొందడం నేను ప్రత్యక్షంగా చూశాను. అతడి వ్యూహాత్మక ఆలోచనలు అద్భుతం. ఈ క్రీడను ఇష్టంగా స్వీకరించి ఎంతో ఉత్సాహంగా అందులో లీనమవుతూ అద్భుతంగా రాణిస్తున్నాడు. ఈ ఈవెంట్ కోసం దేవాన్ష్ గత కొన్ని వారాలుగా రోజుకు 5-6 గంటల పాటు శిక్షణ తీసుకున్నాడు. అంతర్జాతీయ వేదికలపై భారతీయ చెస్ క్రీడాకారుల అద్భుతమైన, చారిత్రాత్మక ప్రదర్శనల నుండి ప్రేరణ పొందాడు. దేవాన్ష్‌కు చెస్ పాఠాలు నేర్పిన రాయ్ చెస్ అకాడమీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నాను. నేడు సాధించిన ఈ ఘనత దేవాన్ష్‌కే కాకుండా దేశానికి కూడా గర్వకారణం అని లోకేష్ ఆనందం వ్యక్తం చేశారు.

దేవాన్ష్ కోచ్ కె. రాజశేఖర్ రెడ్డి ఈ విజయంపై స్పందిస్తూ..దేవాన్ష్ సృజనాత్మకంగా చెస్ నేర్చుకునే ఒక డైనమిక్ విద్యార్థి. 175 సంక్లిష్టమైన పజిల్స్‌ని సృజనాత్మకంగా పరిష్కరించగలిగిన అపార మానసిక చురుకుదనం అతడిని ఎంతో గొప్ప స్థాయికి తీసుకెళుతుంది. అతని చదరంగం ప్రయాణంలో ఇదొక మైలురాయి అని నేను విశ్వసిస్తున్నానన్నారు.

## నా చిన్న గ్రాండ్ మాస్టర్.. సెభాష్!

### దేవాన్ష్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు



అమరావతి (చైతన్యరథం): నా చిన్న గ్రాండ్ మాస్టర్ దేవాన్ష్ సాధించిన విజయం పట్ల ఎంతో గర్విస్తున్నానని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. నారా దేవాన్ష్. వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్ - 175 పజిల్స్.. ప్రపంచ రికార్డును కైవసం చేసుకోవటం పట్ల సీఎం చంద్రబాబు అభినందనలు తెలియ చేశారు. 175 పజిల్స్‌ను పూర్తి చేయదం ద్వారా వేగవంతమైన చెక్‌మేట్ పరిష్కర్తగా ప్రపంచ రికార్డును నెలకొల్పినందుకు తాతగా ఎంతో అనందిస్తున్నానన్నారు. కృషి, అంకితభావం, పట్టుదల ఈ విజయానికి కీలకం. దీనిని సాధించేందుకు ఎన్నో నెలలు అకుంఠిత దీక్షతో సాధన చేశాడన్నారు. నా చిన్న గ్రాండ్ మాస్టర్.. నువ్వు సాధించిన ఈ ఘనతకు ఎంతగానో గర్విస్తున్నానని సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు.

## పట్టుదలకు పట్టం.. దటీజ్ దేవాన్ష్

### - ప్రపంచ రికార్డుపై మాతృమూర్తి బ్రాహ్మణి స్పందన



నారా దేవాన్ష్. వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్ - 175 పజిల్స్'లో ప్రపంచ రికార్డ్‌ను సాధించిన విషయాన్ని అందరితో పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని అతడి మాతృమూర్తి నారా బ్రాహ్మణి పేర్కొన్నారు. లండన్‌లోని ప్రతిష్టాత్మక వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ నుండి అధికారిక ధృవీకరణను స్వీకరించినందుకు ఎంతో సంతోషిస్తున్నామన్నారు. సంవత్సరాల తరబడి అంకితభావం, పట్టుదలతో సాధన చేసిన దేవాన్ష్ నేడు ప్రపంచ రికార్డు సాధించటంతో గర్విస్తున్నానని బ్రాహ్మణి హర్షం వ్యక్తం చేశారు.

## క్రీడా శాఖ మంత్రి మండిపల్లి, శాప్ చైర్మన్ రవినాయుడు అభినందనలు

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన నారా దేవాన్ష్‌కు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ (శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు అభినందనలు తెలిపారు. నారా దేవాన్ష్ మరిన్ని రికార్డులు కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.



4వ రోజు కుప్పం పర్యటనలో భాగంగా ఆదివారం నారా భువనేశ్వరి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.









చైతన్యరథం

## రాక్షస పాలన నుంచి

# రాష్ట్రానికి విముక్తి

- చంద్రబాబు పాలనలో ప్రజలకు అన్నీ మంచిరోజులే
- నారా కుటుంబం ప్రజల సొమ్ము ఎన్నడూ ఆశించదు
- మహిళలు మహా శక్తిగా ఎదగాలన్నదే నా కోరిక
- వారి ఆర్థిక స్వావలంబనకు అన్ని చర్యలు తీసుకుంటాం
- ప్రతి మూడు నెలలకూ వస్తా..మీకు అండగా ఉంటా
- 4వ రోజు కుప్పం పర్యటనలో మహిళలతో ముఖాముఖిలో నారా భువనేశ్వరి



కుప్పం (చైతన్యరథం): నిత్యం ప్రజల గురించే తపించే చంద్రబాబు పాలనలో రాష్ట్ర ప్రజలకు అంతా మంచే జరుగుతుందని ఆయన సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. ఐదేళ్ల రాక్షస పాలనలో అన్ని వర్గాల ప్రజలూ ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. 4వ రోజు కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆదివారం రామకుప్పం మండలంలోని చల్దిగానిపల్లిలో మహిళలతో నిర్వహించిన ముఖాముఖి లో భువనేశ్వరి పాల్గొన్నారు. అనంతరం పలమనేరు నియోజవర్గం వి. కోటలో హెరిటేజ్ సహాయంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల ప్రవంతి వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ కార్యక్రమాల్లో భువనేశ్వరి మాట్లాడుతూ నారా కుటుంబం.. ఐదు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉందని తెలిపారు. ఏనాడైనా ప్రజలకు సేవ చేయడమే తప్ప, ప్రజల నుంచి ఒక్కరూపాయి కూడా నారా కుటుంబం ఆశించలేదని చెప్పారు. కానీ కొన్ని మీడియాలు.. నారా కుటుంబానికి వ్యతిరేకంగా కథనాలు రాస్తూ ఆవేదనకు గురి చేస్తున్నాయని ఆరోపించారు. నారా కుటుంబం చేస్తున్న సేవలు.. లక్షల మంది ప్రజలకు చేరుతున్నా యని చెప్పారు. తమ కుటుంబం ఉన్నన్నాళ్లూ ఈ సేవలు కొనసాగుతాయని భువనేశ్వరి స్పష్టం చేశారు.

### ప్రతి 3 నెలలకూ కుప్పం వస్తా

మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడే.. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి మూడు నెలలకు ఒకసారి కుప్పం నియోజకవర్గానికి వచ్చి అభివృద్ధి పనులను దగ్గరుండి చూసుంటానని నేను మీకు మాటిచ్చాను. మీకు ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవడం నా బాధ్యత. అటు మంగళగిరిపై నారా లోకేష్, ఇక్కడ కుప్పం అభివృద్ధిపై నేనూ దృష్టి పెట్టాం. చంద్రబాబు పదేపదే మీ గురించి చెబుతున్నారు. ప్రతి రోజూ కుప్పంలో జరుగుతున్న అభివృద్ధి గురించి అడిగి తెలుసుకుంటున్నారు. గత ప్రభుత్వం చంద్రబాబు మీద అక్కసుతో కుప్పంలో అభివృద్ధి అనే మాట వినబడకుండా చేసింది. ఇకపై మీకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు. కుప్పం అభివృద్ధి కోసం చంద్రబాబు 40 పథకాలు తెచ్చారు. ప్రతి గ్రామానికి రహదారులు, డ్రైనేజ్, అందరికీ సొంత ఇళ్లు , ఉపాధి కల్పన సహా అన్నింటిపైనా ప్రత్యేక దృష్టి పెట్టాం. కుప్పం నుంచి ఇకపై వలసలు కూడా ఉండవు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ సహా అనేక పరిశ్రమలు రాబోతున్నాయి. మీకు స్థానికంగానే ఉపాధి లభిస్తుంది. ఎవరూ ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం ఉండదు. కుప్పం ప్రజలకు తాను అండగా ఉంటానని.. ఇక్కడి ప్రజలకు ఏ కష్టం వచ్చినా పరిష్కరించే ప్రయత్నం చేస్తామని భువనేశ్వరి హామీ ఇచ్చారు.

### మహిళలు ఆర్థికంగా బలంగా ఉండాలి

నేను నాలుగు రోజులుగా ప్రతి మీటింగ్‌లోనూ మహిళల గురించి ఎక్కువగా మాట్లాడుతున్నాను. స్త్రీలు శక్తిమంతులు. మగవారిని మించి పనిచేయగలరు. నేను ఇది చేయలేను అనే భయం లేకుండా ముందడుగు వేయాలి. అప్పుడే అద్భుతాలు సాధించగలరు. చంద్రబాబు తీసుకొచ్చిన డ్వాక్రా సంఘాలతో మహిళలుఆర్థికంగా నిలదొక్కుకున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మేము కూడా మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తున్నాం. వారి స్వయం ఉపాధికి చేయూత అందిస్తున్నాం. కుప్పం పరిధిలో పెద్ద పరిశ్రమలతో పాటు అనేక చిన్న తరహా పరిశ్రమలు కూడా రాబోతున్నాయి. వాటిలో పని చేయడం ద్వారా మహిళలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది. చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టినప్పుడు, నా నిజం గెలవాలి యాత్ర సమయంలోనూ రాష్ట్రమంతటా మహిళలు నాకు అండగా నిలిచారు. నాకు కొండత ధైర్యాన్నిచ్చి నాలో స్ఫూర్తిని నింపారు. మీ రుణం తీర్చుకోలేము. మీకు అభివృద్ధి ఫలాలు అందేలా చూసి ఆ రుణం కొంతవరకైనా తీర్చుకుంటామని భువనేశ్వరి అన్నారు.

### కక్షతో వాటర్ ప్లాంట్ మూసేశారు:

పలమనేరు నియోజకవర్గం వి. కోటలో హెరిటేజ్ వాటర్ ప్లాంట్‌ను గత ప్రభుత్వం కక్షపూరితంగా మూసివేసింది. ఇప్పుడు మళ్లీ మన రామచంద్రనాయుడు సహకారంతో, హెరిటేజ్ సాయంతో ఎన్టీఆర్ సుజల వాటర్ ప్లాంట్‌ను పున: ప్రారంభించుకోవడం ఆనందంగా ఉంది. ఈ ప్లాంట్ వల్ల 500 మందికి మంచినీరు అందుతుందని భువనేశ్వరి తెలిపారు.

### మహిళా కార్యకర్తల ఆదరణ

రామకుప్పం మండలం చల్దిగానిపల్లి రహదారి పక్కన భువనేశ్వరి గారిని కలవడం కోసం టీడీపీ మహిళా కార్యకర్తలు పెద్దఎత్తున వచ్చారు. వారంతా పసుపు రంగు చీరలు ధరించి జై తెలుగుదేశం అని రాసి ఉన్న కళ్లజోళ్లు పెట్టుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారిని చూడగానే భువనేశ్వరి కారు దిగి ఆప్యాయంగా పలకరించారు. వారు ఇచ్చిన చీర, పసుపు కుంకుమను స్వీకరించారు.













చైతన్యరథం

# సీఎం భద్రతలో - సమూల మార్పులు



- భారీ భద్రత, హడావుడికి దూరం
- చంద్రబాబు నివాసంలో అటానమస్ డ్రోన్లతో భద్రత
- సాంకేతిక సాయంతో సిబ్బంది భారీగా తగ్గింపు
- జగన్‌తో పోలిస్తే ఐదో వంతు సిబ్బందితోనే చంద్రబాబుకు భద్రత
- పర్యటనల్లోనూ అనవసర ఆంక్షలు వద్దని సీఎం ఆదేశం
- ప్రజలు, పార్టీ కార్యకర్తలను తనకు దూరం చేసేలా బందోబస్తు ఉండొద్దని ముఖ్యమంత్రి స్పష్టీకరణ
- ప్రజలకు అసౌకర్యం లేకుండా మరింత సరళీకృతం

అమరావతి (చైతన్యరథం): సింపుల్ గవర్నమెంట్...ఎఫెక్టివ్ గవర్నెన్స్ అనేది తమ విధానమని సీఎం చంద్రబాబు అధికారం చేపట్టిన నాటినుంచి చెపుతున్నారు. దీన్ని ఆచరణలో పెట్టేందుకు ఆయన అనుక్షణం ప్రయత్నం చేస్తున్నారు. హంగులు, ఆర్భాటాలు, బందోబస్తు పేరుతో హడావుడి వంటి చర్యలకు దూరంగా తన పర్యటనలు సాగేలా చూస్తున్నారు. ఈ క్రమంలోనే తన భద్రత విషయంలో సాంకేతిక సాయాన్ని వినియోగించుకుంటూ తనకున్న భద్రతా సిబ్బందిని గణనీయంగా తగ్గించుకున్నారు. భారీ భద్రత, బందోబస్తుకు దూరంగా ఉంటున్నారు. సీఎం నివాసంలో పరిసర ప్రాంతాల భద్రత పర్యవేక్షణకు అటానమస్ డ్రోన్లను వినియోగిస్తున్నారు.

## ఉండవల్లి నివాసంలో అటానమస్ డ్రోన్

ఎక్కువ మంది పోలీసులు, సిబ్బంది ఉంటే ఎక్కువ భద్రత ఇస్తున్నట్లు కాదని...తక్కువ మందితో, టెక్నాలజీ సాయంతో, ప్రణాళికతో వ్యవహరించినా మెరుగైన భద్రతా ఏర్పాట్లు చేయవచ్చు అనేది అధికారుల మాట. తక్కువ మంది సిబ్బంది, టెక్నాలజీ సాయంతో ప్రణాళికతో వ్యవహరించాలనే సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఉండవల్లిలోని సీఎం నివాసంలో అత్యాధునిక అటానమస్ డ్రోన్‌ను ఏర్పాటు చేశారు. ఆ డ్రోన్ తనకు ప్రోగ్రాం ఇచ్చిన విధంగా ప్రతి రెండు గంటలకు ఒకసారి పరిసర ప్రాంతాల్లో ఎగిరి వీడియో చిత్రీకరిస్తుంది. సాధారణ పరిస్థితుల కంటే భిన్నంగా ఏ విధమైన కదలికలు కనిపించినా.. కొత్త, అనుమానాస్పద వస్తువులు కనిపించినా వెంటనే పర్యవేక్షణ బృందానికి సమాచారం పంపుతుంది. సీఎం నివాసంలో పెట్టిన ఈ డ్రోన్ అటానమస్ విధానంలో ఆటోపైలట్‌గా ఆయా ప్రాంతాల్లో ఎగురుతుంది. మళ్లీ వచ్చి నిర్దేశిత స్థానంలో ల్యాండ్ అయి తానే ఛార్జింగ్ పెట్టుకుంటుంది. ఈ డ్రోన్ పంపే డేటాను విశ్లేషించడం ద్వారా ఇంటి పరిసర ప్రాంతాల్లో సెక్యూరిటీని అధికారులు పర్యవేక్షిస్తున్నారు. అటానమస్ డ్రోన్ ద్వారా తక్కువ సమయం, తక్కువ సిబ్బందితో ఎక్కువ పని జరుగుతుంది. నాణ్యతా పెరుగుతుంది. మరోవైపు ప్రైవేటు కార్యక్రమాలకు సీఎం వెళుతున్న సందర్భంలో అక్కడి వారికి ఇబ్బంది లేకుండా పరిమిత సిబ్బందిని పెట్టాలని కూడా అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. వివాహాలు, ఇతర శుభకార్యాలకు, కార్యక్రమాలకు తాను వెళుతున్నప్పుడు...అనవసర ఆంక్షలుపెడితే ఆ కార్యక్రమాలకు వచ్చే వారికి అసౌకర్యంగా ఉంటుందని, ఇలాంటి ప్రాంతాల్లో బందోబస్తు హడావుడి తగ్గించాలని సీఎం గట్టిగా సూచించారు. ఇలా ప్రతి విషయంలో ముఖ్యమంత్రి నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉండడంతో చాలా వరకు సీఎం పర్యటన సందర్భంగా ఆంక్షల సమస్య తలెత్తడం లేదు. వీటిని మరింత సరళీకృతం చేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

## తొలి రోజు నుంచే..

తన కోసం ఎక్కువ సమయం ట్రాఫిక్ నిలిపివేయవద్దని సీఎంగా బాధ్యతలు చేపట్టిన తొలి రోజే సూచించిన చంద్రబాబు దాని అమలు సైతం స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. కాన్వాయ్‌లో వెళుతున్న సమయంలో ట్రాఫిక్ ఎక్కువ ఆగినట్లు కనిపిస్తే...దానిపైనా అధికారులతో ఆరా తీస్తున్నారు. ఇక జిల్లాల పర్యటనలకు వెళ్లిన సమయంలో కూడా ఇదే విధానం పాటించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అయితే పలు జిల్లాల్లో ఇప్పటికీ కొందరు అధికారుల్లో పాత వాసనలు పోకపోవడంపై సీఎం ఒకటి రెండు సార్లు గట్టిగానే చెప్పిన సందర్భాలు కూడా ఉన్నాయి. పోలవరం పర్యటనలో పెద్ద మొత్తంలో పోలీసులను మోహరించడంపై జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సీఎం స్పష్టమైన సూచనలు చేశారు. ఇంత భారీ బందోబస్తు అవసరం లేదని...డ్రోన్లు ఆపరేట్ చేయడం ద్వారా భద్రతను పర్యవేక్షించాలని సూచించారు. తన పర్యటనల్లో ఇతర జిల్లాల నుంచి వందల మంది పోలీసులను తెచ్చి రోజంతా రోడ్లపై ఉంచే సంస్కృతి ఉండకూడదనేది సీఎం ఆలోచనగా ఉంది. భద్రతా పరంగా పోలీసులు అత్యంత సున్నితమైన ప్రాంతంగా భావించే ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో తప్ప...ఇతర ప్రాంతాల్లో అవసరం ఉన్నమేరకే పోలీసులను పెట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## నాడు 980 మంది...నేడు 121 మందితో భద్రత

గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ మితిమీరిన భద్రతతో అనేక విమర్శల పాలయ్యారు. జగన్ నాడు తన భద్రత కోసం మొత్తం 980 మంది భద్రతా సిబ్బందిని నియమించున్నారు. తాడేపల్లి ఇంటి చుట్టూ చెక్ పోస్టులు, అడుగడుగునా బారికేడ్లు, ఆర్మ్‌డ్ గార్డులు, పబ్లిక్ రోడ్లలో జనాలను తిరగనీయకుండా అడ్డంకులు, ఆంక్షలతో సీఎం నివాసం చుట్టుపక్కల ప్రాంతాలను పూర్తి నిషేధిత ప్రాంతంగా చేశారు. ప్రత్యేక ఆపరేషన్లకు ఉపయోగించే ఆక్టోపస్ టీం ఫోర్స్‌ను జగన్ ఇంటి చుట్టుపక్కల 24 గంటలు సెక్యూరిటీలో ఉపయోగించారు. ఎప్పుడూ ఎక్కడా లేని విధంగా ఇంటికి నాలుగు మూలల నలుగురు స్నైపర్స్‌ను కూడా జగన్ భద్రత కోసం మోహరించారు. బుల్లెట్ ప్రూఫ్ వాహనాలతో మొబైల్ క్యూఆర్టీలు ఏర్పాటు చేసి దేశంలో ఏ ఇతర సీఎంకు లేని స్థాయిలో నాడు సెక్యూరిటీ కోసం కోట్లు ఖర్చు చేశారు. జగన్ భద్రత కోసం నెలకు రూ.7.50 కోట్లు, ఏడాదికి రూ.90 కోట్లు చొప్పున ప్రభుత్వ సొమ్ము ఖర్చు చేశారు.

## ఐదో వంతుతో పటిష్టమైన భద్రత

అయితే నేటి సీఎం చంద్రబాబుకు నాటి సిబ్బందిలో 5వ వంతుతోనే భద్రత కల్పిస్తున్నారు. ఉండవల్లిలోని సీఎం నివాసం వద్ద అన్ని విభాగాలు కలిపి 121 మంది మాత్రమే విధుల్లో ఉంటున్నారు. అంటే నాటి సీఎం నివాసం వద్ద 980 మందిని మోహరించగా...నేడు అందులో ఐదో వంతు మందితోనే పోలీసులు పటిష్ట భద్రత అందిస్తున్నారు. జగన్ కాన్వాయ్‌లో 17 వాహనాలు ఉండగా....జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న చంద్రబాబు కాన్వాయ్ 11 వాహనాలతోనే ఉంటోంది. ఇతర రాష్ట్రాల్లో పర్యటనలకు వెళ్లినప్పుడు కూడా అవసరమైన కనీస సిబ్బందితోనే ఆయన భద్రత కొనసాగుతోంది. ఒక వీఐపీగా, జెడ్ ప్లస్ క్యాటగిరీలో ఎన్ఎస్‌జీ భద్రతలో ఉండే చంద్రబాబుకు అవసరమైన సిబ్బందిని మాత్రమే వినియోగిస్తున్నామని.....అనవసర హడావుడి, అధిక మొత్తంలో భద్రతా సిబ్బంది, ప్రజలకు ఇబ్బంది కలిగించడం వంటి వాటికి దూరంగా ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు చెపుతున్నాయి. తన పర్యటనల సందర్భంగా ప్రజలకు అసౌకర్యం రాకూడదన్న సీఎం సూచనలను అధికారులు అన్ని చోట్లా పూర్తిస్థాయిలో అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# క్రీడారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

- రాజమండ్రి వేదికగా క్రీడారంగం అభివృద్ధి
- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు స్పష్టీకరణ
- రూరల్ ఎమ్మెల్యే గోరంట్లతో కలిసి పరిశీలించిన కేవీకే

రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రభుత్వాలు మారినా క్రీడాప్రాధాన్యతలు మారకూడదనే దృఢ సంకల్పంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు క్రీడారంగాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి కృషి చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరితో కలిసి స్థానిక నాగులాచెరువులోని క్రీడా వికాస కేంద్రాన్ని (స్టేడియం) ఆదివారం ఆయన సందర్శించారు. అసంపూర్తిగా నిలిచి పోయిన క్రీడావికాస కేంద్రాన్ని పరిశీలించి నిర్మాణ పనులపై డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులను ఆరా తీశారు. నిర్మాణ పనులు నిలిచిపోవడానికి కారణాలు తెలుసుకుని వెంటనే పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తొలుత రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ పాలనలో రాజమండ్రి నగరం నడిబొడ్డున ఆట స్థలాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ గ్రౌండులో పలు క్రీడలు నిర్వహించేలా సీఎం చంద్రబాబు నిధులు మంజూరు చేసి పునాదులు కూడా వేశారన్నారు. కానీ గత వైసీపీ ప్రభుత్వం క్రీడారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం క్రీడావికాస కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు.

## మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంగా అభివృద్ధి

నగరం నడిబొడ్డున ఉన్న స్టేడియంలో అసంపూర్తిగా నిలిచిపోయిన క్రీడా వికాస కేంద్రం పనులను పునఃప్రారంభించి మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంగా అభివృద్ధి చేస్తామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. 2016లో సీఎం చంద్రబాబు క్రీడా వికాస కేంద్రాలకు శంకుస్థాపనలు చేసి 80శాతం వరకూ పనులు పూర్తి చేశారన్నారు. గత వైసీపీ పాలనలో మాత్రం వీటిని పట్టించుకోకుండా వదిలేయడంతో అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడారంగానికి పెద్దపీట వేస్తోందని, అసంపూర్తిగా నిలిచిపోయిన క్రీడావికాస కేంద్రాన్ని త్వరితగతిన పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. రాజమండ్రి వేదికగా క్రీడారంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కేవీకేను త్వరితగతిన పూర్తిచేసి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, ఫుట్‌బాల్ క్రీడలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ స్పోర్ట్స్ పాలసీని రూపొందించామని, ప్రణాళికాబద్ధంగా స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తున్నామన్నారు. 2027లో అమరావతిలో నేషనల్స్ గేమ్స్ నిర్వహించే దిశగా సీఎం ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. దేశంలోనే క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తున్న ఏకైక విద్యాశాఖమంత్రి నారా లోకేష్ అన్నారు. స్కూల్ స్థాయి నుంచే క్రీడల్లో రాణించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఆ దిశగా స్కూల్ గ్రౌండ్స్ ఏర్పాటుకు జీవోలు జారీ చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అసంపూర్తిగా నిలిచిపోయిన కేవీకేలు, మల్టీపర్పస్ స్టేడియం నిర్మాణాలను వేగవంతం చేసి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. రాజమండ్రి కేవీకే భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. ఖేలో ఇండియా ద్వారా నిధులు సమకూర్చి ఏపీ క్రీడారంగాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తామన్నారు. అనంతరం పలువురు కోచ్‌లు శాప్ ఛైర్మన్‌కి వినతిపత్రాలు అందించి క్రీడా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కబడ్డీ సంఘం కార్యదర్శి బురిడీ త్రిమూర్తులు,కోశాధికారి వి.శ్రీనివాస్, తూర్పుగోదావరి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి ఎస్.నాగరాజు, ట్రెజరర్ ఎస్.వీరబాబు ఫుట్‌బాల్ జిల్లా సంఘ కార్యదర్శి ఎస్.గంగాధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# ఎంఎస్‌ఎంఈలకు ప్రోత్సాహం

## - మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం (చైతన్యరథం): సమ్మిళిత ఆర్థిక వృద్ధి సాధనలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్‌ఎంఈ) కీలక భూమిక పోషిస్తాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలోని వివిఎస్‌ఎం కళాశాలలో జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇన్ కోనసీమ పేరిట ఆదివారం నిరుద్యోగ యువతీ యువకులకు ఎమ్ఎస్ఎంఇ పరిశ్రమల స్థాపనపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో మంత్రి సుభాష్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులు వినూత్న ఆలోచనలతో సూక్ష్మ,చిన్న, మధ్య, తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వస్తే అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. నిరుద్యోగ యువత ఆలోచనలకు అనుగుణంగా వారికి ఆసక్తి ఉన్న రంగంలో పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు దరఖాస్తు దగ్గర నుండి రుణాల కల్పనతో పాటుగా రాయితీలతో ప్రోత్సహిస్తూ అన్ని దశలలో పూర్తి సహకారం అందించేందుకు సిబ్బందిని నియమించామన్నారు. చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు విషయంలో అన్ని విధాల సహకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామిక వేత్త తయారు కావాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో కొబ్బరి ముడిసరుకు ఆధారంగా 15 రకాల విలువ ఆధారిత వస్తువులను తయారు చేసేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. నిరుపేద వితంతువులకు కుట్టు, ఎంబ్రాడయిరీ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన పెట్టుబడిని తానే సమకూరుస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కోటిపల్లి గ్రామ సమీపంలో 350 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నాయని పాడి పరిశ్రమపై ఆసక్తి ఉన్న రైతులకు పాడి గేదెల యూనిట్ల కోసం రుణాలు ఇప్పించి, పశుగ్రాసం పెంచుకునేందుకు భూమిని, పశుగ్రాస విత్తనాలను అందిస్తామన్నారు. అరటి పండ్లను సోలార్ డ్రైయ్యర్ ద్వారా విలువ ఆధారితంగా మార్చుకుని లాభాలు పొందవచ్చని ఆయన స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దూర దృష్టితో ఆలోచించి నూతన పారిశ్రామిక విధానానికి శ్రీకారం చుట్టారన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన వాతా వరణం సృష్టించడంతో పాటు ఆర్థిక భద్రత, అన్ని రకాల ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఉద్యం పోర్టల్ ద్వారా తమ వివరాలు నమోదు చేసుకొని ఎంఎస్‌ఎంఈ కార్పొరేషన్ అందించే ప్రోత్సాహకాలకు అర్హత సాధించాలని సూచించారు. స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసే నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణా కేంద్రాల ద్వారా చేయూత అందిస్తామన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు.





జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటులో ఎస్సీ, ఎస్టీ, మహిళలకు అదనపు ప్రోత్సాహకాలు ఉంటాయని తెలిపారు. మంత్రి సుభాష్ ప్రత్యేక చొరవ తీసుకొని స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇన్ కోనసీమ పేరిట పరిశ్రమల స్థాపనకు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఆ దిశగా నిరుద్యోగ యువత వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చి ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, రెవిన్యూ డివిజన్ అధికారి డి అఖిల, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీకేపీ ప్రసాద్, తహసీల్దార్ సావిత్రి, స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

# కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య

- కేజీబీవీ బాలికల కళాశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి
- జనవరి ఒకటి నుంచి ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు: మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి (చైతన్యరథం): కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనందిస్తున్నట్లు వ్యవసాయ, పాడిపరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక, సహకార, మార్కెటింగ్, మత్స్య శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కోటబొమ్మాళి మండలం కొత్తపేటలో ఆదివారం 1.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన కేజీబీవీ బాలికల కళాశాల భవనాన్ని మంత్రి ప్రారంభించి మాట్లాడారు. జనవరి ఒకటి నుంచి ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. వైకాపా పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నిర్వీర్యమైందని విమర్శించారు. ఐదేళ్లలో 40 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

# చారిత్రక కట్టడాల పరిరక్షణకు చర్యలు

## - సిద్ధవటం కోటను సందర్శించిన మంత్రి కందుల దుర్గేష్

కడప (చైతన్యరథం): చారిత్రక కట్టడాలను పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పర్యాటక సంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, పర్యా టక అధికారులతో కలిసి ఆదివారం సిద్దవటం కోటను మంత్రి దుర్గేష్ సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లా డుతూ చారిత్రక వారసత్వ కట్టడాలను పరిర క్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెండో శతాబ్దం నాటి రాజులు నిర్మించిన అద్భుతమైన సిద్ధపటం కోటను పరిశీలించానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారాలతో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామ న్నారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం పీపీపీ మోడల్‌లో ఇన్వెస్టర్లతో ఇటీవలే సమావేశం కూడా నిర్వహించామన్నారు. సిద్ధ వటం కోట చుట్టూ ఉన్న దేవాలయాలను పరి రక్షించి వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. అలా గే ఈ ప్రాంతంలో సఫారీ, బోటింగ్, రెస్టా రెంట్, సర్క్యూట్ పద్ధతిలో అభివృద్ధి చేసేం దుకు కృషి చేస్తామని తెలిపారు. సిద్ధవటం కోటలో శిథిలావస్థకు చేరుకున్న కట్టడాలకు మరమ్మతులు చేపడతామని తెలిపారు. ఇక్కడికి వచ్చే పర్యాటకులు ఇక్కడే బస చేసి సమీపంలోని ప్రాంతాలను సందర్శించుకునే విధంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి లభిస్తోంద న్నారు. జిల్లాలోని గండికోటకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని, అలాగే ఇతర ప్రాంతాల్లో కూడా కేంద్ర సహకారం తీసుకొని ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, వెల్నెస్ టూరిజంలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి, చారిత్రక కట్టడాలకు పూర్వ వైభవం తీసుకున్న స్తామన్నారు. జిల్లాలో ఎన్నో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని వాటిని అంచెలంచె లుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ముందుగా సిద్ధవటం కోటలో కాలినడకన పలు ప్రదేశాలను మంత్రి కందుల దుర్గేష్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





ఢిల్లీలో టీడీపీ తొలి సభ్యత్వ డ్రైవ్‌కి..

# అద్భుత స్పందన

- భారీగా హాజరైన ప్రవాసులు
- అధినేత చంద్రబాబు దార్శనికతకు, సమర్థతకు నిదర్శనం



న్యూఢిల్లీ (చైతన్యరథం): తెలుగు దేశం పార్టీ ఢిల్లీలో తన మొట్టమొదటి సభ్యత్వ డ్రైవ్‌ను ఆదివారం విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి పార్టీ మద్దతుదారులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మాసోనిక్ సెంటర్ ఆఫ్ ఇండియాలో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ నుండి దేశ రాజధానికి వలస వచ్చిన ప్రజల్లో టీడీపీ ప్రభావం పెరుగుతోందనే విషయం స్పష్టంగా వెల్లడయింది.

ఈ కార్యక్రమానికి ఢిల్లీలో టీడీపీ నాయకుడు ఆలపాటి కృష్ణ మోహన్ హాజరై ప్రసంగించారు. పార్టీ పురోగతి, అభివృద్ధిలో దార్శనికత అవసరాన్ని వివరించారు. టీడీపీ కార్యాలయ కార్యదర్శి ఎన్ సత్యనారాయణ నేతృత్వంలోని టీడీపీ పార్లమెంటరీ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రవాసులు ఉత్సాహంగా పాల్గొనడాన్ని ఆలపాటి స్వాగతించారు, టీడీపీతో వారి శాశ్వత సంబంధాన్ని, ప్రజలకు సేవ చేయాలనే పార్టీ లక్ష్యాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. అభివృద్ధిలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతను, ఆయన సమర్థ నాయకత్వాన్ని ప్రశంసించారు. ముందుచూపుతో కూడిన ఆయన విధానాలు, పాలనా దక్షతతో వేలాది మంది పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన ఢిల్లీలోని ప్రవాసులు టీడీపీ సభ్యులుగా నమోదు చేసుకున్నారు. అభివృద్ధి, ప్రజాసంక్షేమం పట్ల పార్టీ అధినేత చంద్రబాబు సామర్థ్యంపై ప్రవాసుల ప్రగాఢ నమ్మకాన్ని ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం మరోమారు చాటి చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌ను దాటి తన పరిధిని విస్తరించుకోవడంలో టీడీపీ ఎదుగుదలను ఈ సభ్యత్వ డ్రైవ్ పునరుద్ఘాటించింది. తమ మద్దతుదారులు ఎక్కడ నివసిస్తున్నారనే దానితో సంబంధం లేకుండా వారితో కనెక్ట్ అవ్వడానికి, నాయకుడి దార్శనికతను విశ్వసించే వారిని ఏకతాటిపై నడిపించటంలో టీడీపీ నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది. అంతే కాకుండా దేశవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను, భారతదేశం అంతటా తెలుగు మాట్లాడే వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చే సామర్థ్యాన్ని నొక్కి చెబుతోంది. పురోగతి, సమగ్రతపై దృష్టి సారించి, టీడీపీ ప్రజా-కేంద్రీకృత రాజకీయ శక్తిగా తన పునాదిని ఎప్పటికప్పుడు బలోపేతం చేసుకుంటూనే ఉంది.

# పారిపోయావా పేర్ని నానీ !

- బయటకురా మాట్లాడుకుందాం
- పేదల బియ్యం సిగ్గులేకుండా మింగేశావ్
- వైసీపీ అధికారంలో ఉంటే దర్జాగా తిరిగేవాడివి
- ఇప్పుడు తేలుకుట్టిన దొంగవయ్యావు
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న చురకలు



అమరవతి (చైతన్యరథం): పేదల బియ్యాన్ని పందికొక్కుల మాదిరిగా తిన్న పేర్ని నానీ ముఠాను ఉరితీయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న పేర్ని నాని పేర్కొన్నారు. ప్రతి చిన్న విషయానికి మీడియా ముందుకొచ్చి కూటమి నాయకులు చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురందేశ్వరిని ఎవరిని బడితే వారిని ఇష్టానుసారంగా మాట్లాడే పేర్ని నానీ ఇప్పుడేమైపోయాడో తెలిసిన వైసీపీ అధిష్టానమే పట్టివ్వాలని డిమాండ్ చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న మాట్లాడుతూ 187 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పేర్ని నాని దారిమళ్లించి అమ్మేశాడని ఆరోపించారు. వేయింగ్ మిషన్‌లో తేడా ఉందేమో అయినా నష్టం తాను కట్టేస్తానని కవరింగ్ ఇవ్వడం చూస్తే గుట్టుగా దొంగతనం చేసి పట్టుబడితే పునీతుడినని దోచిన సొత్తు తిరిగి ఇచ్చేస్తానని చెప్పడం పేర్ని నానీటి వంటి దర్జా దొంగకే తెలుస్తుందన్నారు. ఇతనికి పేదలపై దయా, దాక్షిణ్యాలు లేవు. ఒక కోటి 70 లక్షలు ఎక్కడ నుంచి తెచ్చి డీడీ కట్టాడో తేలాలి. ఒక దొంగ దొంగతనం చేసి నీ సొమ్ము నీకు ఇచ్చేస్తున్నానంటే అతను దొంగ కాకుండా పోడన్నారు. పేర్నినాని దొరికిపోయిన దొంగ అన్నారు. ఇంత బతుకు బతికి ఇంటివెనుక చచ్చిన చందాన పేర్ని నాని బాగా బతికి ఇప్పుడు ఈ దొంగతనాలేమిటి? మాటకు ముందు, మాట తర్వాత మీడియా ముందుకు వచ్చే పేర్ని నాని ఇప్పుడు ఎందుకు రావడంలేదు? అని నిలదీశాడు. కాకినాడ పోర్టులో షిప్పులో బియ్యాన్ని ఆపినప్పుడు వచ్చి చిలకపలుకులు పలికాడు. సాక్షాత్తు లోక్ సభలో కేంద్ర మంత్రి పియూష్ గోయల్ దాదాపు 6 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం దారి మళ్లిందని లోక్ సభలో చెప్పారు. ఈ విషయం క్వశ్చన్ నెంబర్ 248లో ఉందని బుద్ధా గుర్తు చేశారు. కరోనా సమయంలో 6 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని జగన్ అండ్ కో దారిమళ్లించింది. స్మగ్లింగ్ చేసిన బియ్యాన్ని ఆఫ్రికా లాంటి విదేశాలకు ఎగుమతి చేయడానికి కృష్ణపట్నం ఓడరేవును వాడుకున్నట్లు తేలిందన్నారు. జగన్ దొంగల ముఠాను తయారు చేశాడన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక్కొక్కటి బయట పడుతున్నాయన్నారు. ఆ బయటపడినవాటిలో పేర్ని నాని దొంగతనం కూడా ఉంధన్నారు. పేర్ని నాని భర్య జయసుధ పేరుతో బియ్యం గోడౌన్ ఉందన్నారు. అధికారులు తనిఖీకి వెళ్లగానే పేర్నినాని పారిపోయాడన్నారు. ఏ తప్పు చేయకపోతే ఎందుకు పారిపోయాడని ప్రశ్నించారు, పేర్నినాని కుటుంబం, కొడుకు ఏమయ్యారో తెలియదం లేదన్నారు. 1999 ఎన్నికల్లో పేర్నినాని పోటీ చేసేటప్పుడు అఫిడెవిట్‌లో పొందుపరచిన ఆస్తి ఎంత? 2024 ఎన్నికలప్పుడు అఫిడెవిట్‌లో పొందుపరచిన ఆస్తి ఎంత? ఈ లెక్కలు తేలాలన్నారు. పేదల కోసం ప్రభుత్వాలు సబ్సిడీతో విడుదల చేసిన బియ్యంప పేర్ని నాని కన్ను పడడం దారుణం. గోడౌన్లు కట్టించి, ఆ గోడౌన్లు ప్రభుత్వానికి అద్దెకిచ్చి ఆ గోడౌన్లలో ప్రభుత్వం ఇచ్చిన బియ్యం పెట్టి ఆ బియ్యాన్నే దొంగతనం చేశాడంటే పేర్ని చేతివాటం ఎలాంటిదో అర్థమవుతుందన్నారు. ఒక ఎమ్మెల్యే, మంత్రిగా చేసిన వ్యక్తి ఇలా చేయొచ్చా? దొంగతనం చేసి పట్టుబడి ఒక కోటి 72 లక్షలు కట్టావంటే అది ఘోర తప్పిదం కాదా అని ప్రశ్నించారు. జోగి రమేష్ చేసిన అవినీతి కూడా బయటపడాలన్నారు. జగన్ ప్రెస్ మీట్‌లో ఒక పక్క కొడాలి నాని, మరో పక్క వంశీ కూర్చొని సుభాషితాలు పలికారని వీరంతా చేసిన అవినీతిని బయట పెడతామని హెచ్చరించారు. చంద్రబాబు లాంటి సీఎంగా పని చేస్తే సక్రమంగా చేయి, లేకుంటే తప్పుకో అని చెబుతారన్నారు. జగన్ లాంటి దొంగ సీఎంలు ఉంటే ఇలాంటి దొంగలు జిల్లా కొకరు పుట్టుకొస్తారన్నారు. జగన్ ఒక దొంగ అని అతని వద్ద దొంగల ముఠా ఉంటుందని దుయ్యబట్టారు. ఈ దొంగల ముఠాలో పేర్ని నాని ఒకడున్నారు. దొంగతనాన్ని స్కామ్ అని పేరుతో పిలవడం సబబుకాదు, దొంగతనమనే అనాలన్నారు. పేదల నోటికాడి కూడు తీసేసిన పేర్ని నాని కుటుంబానికి శిక్ష పడాల్సిందేనన్ని బుద్దా వెంకన్న పేర్కొన్నారు.



కుప్పం పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఆదివారం బెంగళూరు విమానాశ్రయం చేరుకున్న
సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని బెంగళూరు విమానాశ్రయంలో కలిసిన బెంగళూరు టీడీపీ ఫోరం సభ్యులు

# అమ్మవారి సన్నిధిలో హోం మంత్రి అనిత

## భవానీ దీక్ష విరమణ ఏర్పాట్లపై సమీక్ష - సూచనలు సలహాలతో ఆదేశాలు





అమరావతి, (చైతన్యరథం): ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ వారిని హెూంశాఖా మంత్రి అనిత ఆదివారం దర్శించుకున్నారు. కొండపై చేసిన ఏర్పాట్లను ఆరా తీశారు. దేవస్థానం ఆవిష్కరించిన యాప్ గురించి అధికారులు వివరించారు. యాప్‌తో దీక్షధారులకు పూజా విధానాలు, హెూల్డింగ్ పాయింట్లు, ప్రదక్షిణలు, దర్శన సమయాలు, రవాణా సౌకర్యాలు, ప్రసాదం కౌంటర్లు, ప్రథమ చికిత్స కేంద్రాలు, కల్యాణకట్ట, విశ్రాంతి గదులు, షూ స్టాండ్‌లు, అత్యవసర సేవలు, అన్నదానం, ప్రత్యేక కార్యక్రమాలు, పార్కింగ్, స్నాన ఘాట్‌లు, వికలాంగుల సేవలు, ఫిర్యాదులు, సహాయం, స్థాన సమాచారం, సూచనలు, లైవ్ ఛానల్స్, పోలీస్ స్టేషన్లు, ప్రచార కేంద్రాలు.. వంటి 24 సేవలు అందుతాయన్నారు. భవానీ దీక్ష యాప్ -2024 డౌన్‌లోడ్ చేసిన తర్వాత రిజిస్టర్‌పై క్లిక్ చేసి.. ఫోన్ నంబర్, పుట్టిన తేదీ, రాష్ట్రం, ఆధార్ నంబర్, చిరునామాను నమోదు చేయాలన్నారు. రిజిస్టర్ ప్రక్రియ పూర్తి చేసేందుకు మొబైల్‌కు వచ్చే ఓటీపీకి ఎంటర్ చేయాల్సి ఉంటుందన్నారు. ఆ తర్వాత యాప్‌లోని సేవలను పొందవచ్చన్నారు. అనంతరం హెూంమంత్రి అనిత మాట్లాడారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మను దర్శించుకున్నానన్నారు. ఆలయ పండితుల ఆశీర్వాదం అందుకున్నానన్నారు. భవానీ దీక్షల విరమణ నేపథ్యంలో భక్తుల కోసం ఏర్పాట్లను పరిశీలించానన్నారు, భవానీ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారన్నారు, తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు నుంచి పెద్దసంఖ్యలో తరలి వస్తున్న భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని ఆలయ అధికారులు, సిబ్బందిని ఆదేశించామన్నారు.

# దుబాయ్‌లో కన్నుల పండువగా

# ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం

## ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్ధన్

అమరావతి, (చైతన్యరథం): యుఏఈ, ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో దుబాయ్ వేదికగా ఈ నెల 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు మూడు రోజుల పాటు క్రిస్మస్, ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్ధన్, తణుకు ఎమెల్యే అరుమిల్లి రాధాకృష్ణ హాజరయ్యారు. దుబాయ్‌లోని బిర్యానీ మోర్ వేదికగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఇందులో ఎన్నారై టీడీపీ ప్రతినిథులు, ఐక్యశెట్టి బలిజ సంఘం ప్రతినిథులు, ఐక్యక్రిస్మస్ సంఘం ప్రతినిథులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీ జనార్ధన్ మాట్లాడుతూ విదేశాలలో ఉంటూ కూడా స్వదేశం పట్ల అభిమానం చూపిస్తున్న ఎన్నారైల మాతృభూమి భక్తి గొప్పదన్నారు. క్రిందటేడాది జరిగిన ఎన్నికలలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడి నాయకత్వంలో కూటమి విజయం కోసం యుఏఇ నుంచి ఎందరో ఎన్నారైలు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి నెల రోజులకు పైగా పని చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అందరి సమష్టి కృషితోనే ఆంధ్రప్రదేశ్ లో మళ్లీ ప్రజాప్రభుత్వం ఏర్పాటయిందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు ముఖ్యమంత్రి నారాంద్రబాబు నాయుడు, ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల అధినేతలు పవన్ కళ్యాణ్, పురందేశ్వరి పని చేస్తున్నారన్నారు.

### క్రీస్తు బోధనలు సదా ఆచరణీయం

క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేసిన అనంతరం టీడీ జనార్ధన్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు సదా ఆచరణీయమన్నారు. క్రీస్తు ప్రవచించిన శాంతి, కరుణ, సామరస్యంతోనే మానవాళి అభివృద్ధి సాధ్యం అవుతుందని జనార్ధన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే అరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిస్తోందన్నారు.

### వేడుకగా 'తారకరామం' పుస్తకావిష్కరణ

ఇక ఎన్నారై టీడీపీ నేతలు నిర్వహించిన 'మీట్ అండ్ గ్రీట్' వేడుకలలో భాగంగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ వెలువరించిన 'తారకరామం' పుస్తకాన్ని టీడీ జనార్ధన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆరాధ్య నటుడు, అభిమాన రాజకీయ నాయకుడు నందమూరి తారకరామారావు శతజయంతి సంవత్సరాన్ని క్రిందటేడాది ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఘనంగా జరుపుకున్నారన్నారు. ఎన్టీఆర్ సినీ ప్రస్థానం మొదలై 75 సంవత్సరాలైన సందర్భంగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాల్ని అన్ని ప్రాంతాల్లో జరుపుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో 100 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి అవసరమైన స్థలాన్ని సమకూర్చడానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అంగీకరించిన విషయాన్ని టీడీ జనార్ధన్ తెలియజేశారు. ఈ వేడుకల్లో పశ్చిమగోదావరి జిల్లా చాగల్లుకు చెందిన టీడీపీ యుఎస్‌ఐ అధ్యక్షుడు మోతూ్కరు విశ్వేశ్వరరావు, డాక్టర్ రవి, కోడి రాజాకిరణ్, పాడిపిరెడ్డి దాసు, డాక్టర్ ముక్క తులసి కుమార్, ఖాదర్ బాషా, సామ్యూల్ రత్నం, కుడుపూడి సత్య, కేత శెట్టి, జుత్తుగ శ్రీను, కోడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఆర్థిక పురోగతి, సాధికారతతో సుస్థిరాభివృద్ధే మా ప్రధాన ధ్యేయం

- ఇఫ్కో ఏపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు స్పష్టీకరణ

పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా,గమ్మలక్ష్మీపురం మండలం(రూరల్), ఆదివారం సమగ్ర రైతు సహకార సంస్థ ఆధ్వర్యంలో స్వయం సేవక బృందాలతో, ఇఫ్కో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అల్లు పోలినాయుడు, డివిజనల్ మేనేజర్ మీనక వసంత కుమార్ గుమ్మలక్ష్మీపురం మండలం, లుంబేసు పంచాయతీలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇఫ్కో లాంటి సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు చేయూత నివ్వడం, ఆర్థిక అభివృద్ధికి దోహదపడడం సంతోషపరిణామం అన్నాం. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా ప్రోత్సాహించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ విధమైన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇఫ్కో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇఫ్కో సంస్థ,బృహత్ సంకల్పంతో అందిస్తున్న ప్రోత్సాహకాలు ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక వ్యాపారం చేయాలన్నా, తగు పెట్టుబడులు లేక సతమతమవుతున్న నైపుణ్యం గల పట్టణ, గ్రామీణ ప్రాంత పేద,మధ్యతరగతి మహిళలకు ఇది ఓ సువర్ణావకాశం అన్నారు. తమ సంస్థ, సాధ్యమైనంత పేదరికాన్ని నిర్మూలించి,ఆర్థిక-అసమానతలు తొలగించి,స్వయం ఉపాధి కల్పన ద్వారా నిరుద్యోగాన్ని కొంత వరకు తగ్గించి, మహిళా పురోభివృద్ధి చెందడానికి కృషి చేసి, మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాడమేనని సంస్థ ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంతవరకు 56 వేల మహిళ బృందాలకు స్వయం ఉపాధి కల్పించామన్నారు.ఆ తర్వాత



జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అల్లు పోలినాయుడు మాట్లాడుతూ మహిళ స్వయం సహాయక బృందాలకు మార్కెట్ రేటు కంటే తక్కువ రేటుకే 22 రకాల నిత్యావసర సరుకులు సూక్ష్మ రుణ పద్ధతి ద్వారా అందజేస్తున్నామని అందుకు పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో గల పేద,మధ్య తరగతి,అట్టడుగు స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.తద్వారా ఆర్థిక భారం కొంతమేర తగ్గి, సాంఘిక- ఆర్థిక జీవనం మెరుగుపడుతుంది అని అన్నారు. మా సంస్థ,మహిళల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేసి,ఆర్థిక ప్రగతి సాధించే దిశగా అడుగులు వేస్తుందన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాలలో మహిళల పురోభివృద్ధికి విరివిగా సేవలందిస్తుందన్నారు.అనంతరం డివిజనల్ మేనేజర్ మీనక వసంతకుమార్ సంస్థ యొక్క ముఖ్య లక్ష్యాలు గూర్చి వివరిస్తూ,

ప్రతి మహిళ సాధికారత మరియు సుస్థిర అభివృద్ధే మా ప్రధాన ఎజెండా అని తెలిపారు.బ్రతుకు తెరువు కోసం వెంపర్లడే వలసవాదులకు మరియు కుటుంబ భారంతో తాళలేక చతికిల బడుతున్నవారి జీవితాలకు




ఇదో దివ్య సంజీవని అని చెప్పారు. మా సంస్థ,మహిళల స్వయం ఆర్థిక అభివృద్ధికి ఆర్థికంగా సహకరిస్తూ,వారి జీవనోపాధికి ఉపయోగపడే వివిధ రకాల వస్తు ఉత్పత్తి శిక్షణ, పరిశ్రమ స్థాపనకు పూర్తి సహకారం అందిస్తూ,మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుంది అని తెలిపారు.తదుపరి నిత్యావసర సరుకులు తోయక జగదీశ్వరీ చేతులు మీదుగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు,ఆ సరుకులు కిట్స్ తీసుకునేందుకు ,చుట్టూ ప్రక్కల పొదుపు సంఘాల మహిళలు పోటాపోటీగా ఎగబడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అల్లు పోలినాయుడు, డివిజనల్ మేనేజర్ మీనక వసంతకుమార్, జయరాజ్ ,టిడిపి మండల కన్వీనర్ పాడి సుధ, మండంగి గౌరమ్మ,సర్పంచ్ తోయక సీతమ్మ మండల ఎగ్సిక్యూటివ్ బిడ్డిక పుష్పనాధం,గరుబిల్లి మండల ఎగ్జిక్యూటివ్ టి.శంకరరావు, పార్వతీపురం మండల ఎగ్జిక్యూటివ్ బి.జనార్ధన నాయకులు కామేశ్వరరావు, జమ్మయ్య, జానకి, కొండలరావు,లోవరాజు పెద్ద యెత్తున గ్రామ ప్రజలు, పెద్దలు యువత,మహిళలు పాల్గొన్నారు.



# వైసీపీ హయాంలో అమానుష పాలన

- అనారోగ్య బాధితులను బాధపెట్టారు
- విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విశాఖ (చైతన్యరథం): గత ప్రభుత్వ హయాంలో సిఎం రిలీఫ్ ఫండ్‌ను అర్హులకు ఇవ్వకపోవడం దురదృష్ట కరమని విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతు, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలకు ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్ఏ గణబాబు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వార వచ్చిన చెక్కులను విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీభారత్ చేతులమీదుగా గోపాలపట్నం టీడిపి కేంద్ర కార్యలయం వద్ద బాధితులకు అందజేశారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకోవడమే తప్పా అని మండిపడ్డారు. దరఖాస్తు చేసుకున్నా ఒక్కరికీ కూడా సాయం మంజూరు కాలేదన్నారు. కోవిడ్ తరువాత అనేక ఆరోగ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. అనంతరం నడవలేని స్థితిలో ఉన్న బాధితుల ఇళ్లకు ఎమ్మెల్యే గణబాబు స్వయంగా వెళ్లి వారి పరిస్థితిని అడిగి తెలుసుకుని చెక్కులను అందజేశారు. ప్రభుత్వం మారిన వెంటనే సిఎం రిలీఫ్ ఫండ్ విడుదలకు మోక్షం లభించిందన్నారు. 19 మంది అనారోగ్య బాధితులకు సుమారు 28 లక్షల చెక్కులను అందజేసామన్నారు.

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారికి ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యానికి డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందర్ ఇబ్బందులతో బాధపడేవారికి ముఖ్యమంత్రి సహాయనిది ఒక వరం. నియోజకవర్గంలో ఎన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసిన అనారోగ్యంతో బాధపడేవారికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఆసరాగా సిఎం రిలీఫ్ ఫండ్ ను ఇస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు గారికి నా నియోజకవర్గం నుండి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు బొమ్మిడి రమణ దాడి వెంకట రమేష్ .వార్డు అధ్యక్షులు యుముజల తిరుమలరావు నారిపిన్ని సత్తి రాజు బొడ్డేటి విజయకుమార్ జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.





# ఉప్పలపాటి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ప్రశంస
- వంద పడకల క్యాన్సర్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

కొత్తవలస (చైతన్యరథం): కొత్తవలస మండలం మంగళపాలెంలోని శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 15 కోట్ల రూపాయలతో విజయశ్రీ ఉప్పలపాటి మెమోరియల్ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మించడం అభినందనీయమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ప్రారంభోత్సవానికి సిద్ధమైన ఆసుపత్రిని ఆదివారం సందర్శించి శిలాఫలకం ఆవిష్కరించారు. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందిస్తున్న ట్రస్ట్ చైర్మన్ జగదీశ్ సేవలను ఎంపీ భరత్ కొనియాడారు. జామి మండలం అలమండ గ్రామానికి చెందిన ఉప్పలపాటి ఫౌండేషన్ అధినేత ఉప్పలపాటి వెంకటపతి రాజు 40 ఏళ్ళుగా అమెరికాలో స్థిరపడి సొంత ప్రాంతానికి సేవలందించాలన్న దృక్పథంతో ఆసుపత్రి నిర్మాణానికి ముందుకు రావడం సంతోషకరమని ఎంపీ మతుకుమిల్లి శ్రీ భరత్ , ఎమ్మెల్యేలు కోళ్ల లలిత కుమారి, కొణతాల రామకృష్ణ కొనియాడారు.

ఇక్కడకు వచ్చే రోగులకు చికిత్స వసతి ఉచితమని, మందులు, పరీక్షలకు మాత్రం నామమాత్రపు రుసుము తీసుకుంటామని జగదీష్ బాబు తెలిపారు. ఆదివారం కొత్తవలస మండలం మంగళపాలెం గ్రామంలో ఉప్పలపాటి ఫౌండేషన్ అధినేత ఉప్పలపాటి వెంకటపతిరాజు సహకారంతో తన భార్య ఉప్పలపాటి విజయశ్రీ జ్ఞాపకార్థంగా ఉప్పలపాటి విజయశ్రీ మెమోరియల్





క్యాన్సర్ ఆసుపత్రిని శ్రీ గురుదేవా చారిట్రబుల్ ట్రస్ట్ వారు 100 పడకల క్యాన్సర్ ఆసుపత్రి నిర్మించారు. ఈ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యేలు కోళ్ల లలిత కుమారి, కొణతాల రామకృష్ణ, విశాఖపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు గండి బాబ్జి, టీడీపీ అధికార ప్రతినిధి గొంప కృష్ణ, లోక్‌సత్తా నాయకులు బీశెట్టి బాబ్జి, కొత్తవలస మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి రాము, మండల తెలుగు యువత కోరుబిల్లి ఉపేంద్ర, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాన్ష్‌కు మంత్రి కొండపల్లి అభినందనలు

విజయనగరం (చైతన్యరథం): చదరంగంలో అసాధారణ ప్రతిభ కనబరిచిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కుమారుడు దేవాన్ష్‌ను రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్, ఎన్ .ఆర్.ఐ సాధికారిత శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అభినందించారు. వేగంగా పావులు కదపడం, వేగవంతమైన చెక్ మేట్ సాల్వర్-175 పజిల్స్ సాధించిన దేవాన్ష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



దేవాన్ష్ మరిన్ని విజయాలు సాధించాలని, ప్రపంచ స్థాయి ఆటగాడుగా ఎదిగి మన రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆకాంక్షించారు.







# స్పోర్ట్స్ హబ్‌గా రాజమహేంద్రవరం

- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు స్పష్టీకరణ
- సమర్థవంతంగా శాప్ విధులు
- రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డితో కలిసి స్పోర్ట్స్ కాంప్లెక్స్ పరిశీలన
- క్రీడా నిలయంగా తీర్చిదిద్దడమే ధ్యేయం
- క్రీడారంగానికి పూర్వవైభవం
- రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం, (చైతన్యరథం):రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సహకారంతో రాజమహేంద్రవరాన్ని క్రీడాహబ్‌గా తీర్చిదిద్దుతామని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని మున్సిపల్ కార్పొరేషన్, శాప్ నిధులతో నిర్మిస్తున్న స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డితో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ కాంప్లెక్సులో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిర్వీర్యమైన క్రీడారంగానికి కూటమి ప్రభుత్వం రాకతో పూర్వవైభవం సంతరించుకుందన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేపట్టలేని క్రీడాభివృద్ధిని కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లోనే చేసిందని, రెండు నెలల్లోనే శాప్ ఛైర్మన్ రవినాయుడు చేసి చూపించారన్నారు. అలాగే రెండేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయిన స్పోర్ట్స్ హాలు పనులను 2నెలల్లోనే పూర్తిచేసే విధంగా స్పోర్ట్స్ అథారిటీ తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయమన్నారు. గతంలో శాప్ సహకారంతో నిర్మించిన ఆర్ఎంసీ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో సౌత్ ఇండియా జోన్ పోటీలు నిర్వహిస్తున్న ఘనత రాజమండ్రికి దక్కిందన్నారు. కష్టానికి, నిబద్ధతకు గుర్తింపు లభించిందంటే దానికి రవినాయుడే నిదర్శనమని, తనకిచ్చిన పదవిని బాధ్యతగా తీసుకుని కేంద్రప్రభుత్వంతో కూడా చర్చలు జరిపి ఏపీ క్రీడారంగాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.

### నేషనల్ గేమ్స్ నిర్వహణే ధ్యేయం

రాజమండ్రిని క్రీడాహబ్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయమని, రాజమండ్రిలో నిర్మిస్తున్న స్పోర్ట్స్ కాంప్లెక్సు ఉభయగోదావరి జిల్లాల క్రీడాకారులకు ప్రయోజనకరంగా ఉంటుందని శాప్ ఛైర్మన్ రవినాయుడు పేర్కొన్నారు. రూ.58.50కోట్లతో రాజమహేంద్రవరంలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలు, స్పోర్ట్స్ కాంప్లెక్సులు, స్పోర్ట్స్ ఎరీనాల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మున్సిపాలిటీ, ఎమ్మెల్యే, శాప్‌లు సంయుక్తంగా రాజమండ్రిలో క్రీడారంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. నేషనల్ గేమ్స్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రాజమండ్రిలో సైతం నేషనల్ గేమ్స్ నిర్వహించేలా మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ఆ దిశగా దేశంలోనే ఏపీలో అత్యుత్తమ స్పోర్ట్స్ పాలసీని రూపొందించామని, అనేక క్రీడాసంస్కరణలు తీసుకొచ్చామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ శేషగిరి రావు, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ జానకిరామయ్య, కాశీ నవీన్‌కుమార్, సలాది ఆనంద్, రాయుడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ పర్యటన

రాజమహేంద్రవరం, (చైతన్యరథం): ఆదికవి నన్నయ్య యూనివర్సిటీని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆదివారం సందర్శించారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణతో కలిసి యూనివర్సిటీలోని మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. కేంద్రం నుంచి 75శాతం నిధులు మంజూరైనప్పటికీ ముందుకుసాగని నిర్మాణాలపై ఆరా తీశారు. కాంట్రాక్టర్ పనితీరు, పనుల పురోగతిపై శాప్ ఛైర్మన్ రవినాయుడు అసహనం వ్యక్తం చేశారు. అనంతరం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ కేవీ స్వామి, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష జరిపారు.

2025 మార్చి నాటికి పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ పనితీరు మారకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

### సీఎం ఆశయాల మేరకు పనిచేద్దాం:శాప్ ఛైర్మన్

ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనేది సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం, ఏపీ నుంచి అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేయాలనేది ఆయన ధ్యేయం. సీఎం ఆశయాలకు అనుగుణంగా క్రీడారంగం అభివృద్ధికి కృషిచేయడం మనందరి బాధ్యత అని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. నామమాత్రంగా కాకుండా రాష్ట్రంలోని క్రీడాకారులందరికీ అత్యుత్తమ క్రీడావసతులు, సౌలభ్యమైన క్రీడాసేవలను వారికి అందించాల్సిన కర్తవ్యం మనందరిపైనా ఉందని రవినాయుడు సూచించారు. రాజమహేంద్రవరం పర్యటనలో భాగంగా హెూటల్ మంజీరాలో జరిగిన సమావేశంలో జిల్లాలోని పీఈటీలు, కోచ్‌లు, అసోసియేషన్ల నిర్వాహకులకు దిశానిర్దేశం చేయడం జరిగింది. క్రీడారంగం పేరు చెబితే యావత్ భారతదేశమంతా మనరాష్ట్రం పేరే చెప్పేలా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలి. దానికోసం మనందరం ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి. క్రీడాకారులకు క్రీడా శిక్షణలో మెరుగైన నైపుణ్యాలను నేర్పించాలి. దానికోసం పీఈటీలు, కోచ్‌లు, అసోసియేషన్ల నిర్వాహకులు నిబద్ధతతో, అంకితభావంతో పనిచేయాల్సి ఉంటుందని శాప్ ఛైర్మన్ రవినాయుడు గారు దిశానిర్దేశం చేశారు.

### శాప్ ఛైర్మన్‌నుకలిసిన స్కేటర్ భవ్య

రాజమండ్రి, (చైతన్యరథం):రాజమండ్రికి చెందిన స్కేటర్ కెల్లా భవ్య ఆదివారం రాజమండ్రి మంజీరా హెూటల్ లో శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడను కలిశారు. ఈ సందర్భంగా, మైసూర్‌లో ఇటీవల జరిగిన 62వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ - 2024 పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరుపున ప్రాతినిధ్యం వహించి గోల్డ్ మెడల్ సాధించినట్లు రవి నాయుడు గారికి వివరించారు. ఈ సందర్భంగా, శాప్ ఛైర్మన్ గారు భవ్యను అభినందించి, శాప్ నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.







## ఎంపీ సానా సతీష్‌కు ప్రత్తిపాడు ఎమ్మెల్యే స్వాగతం

- రాజమండ్రి నుండి కాకినాడకు భారీ ర్యాలీ

నెల్లూరు (చైతన్యరథం): రాజ్యసభకు టీడీపీ అభ్యర్థిగా ఎన్నికై ఎంపీగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా స్వస్థలం చేరుకుంటున్న సాన సతీష్‌కు రాజమండ్రి సింహాసనం దగ్గర నుండి కాకినాడ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వేలాదిమంది అభిమానులు కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాజానగరం హైవేపై ఆయనకు మహిళలు హారతి ఇచ్చారు. అక్కడ నుండి ర్యాలీ బయలుదేరి కాకినాడ వైపు సాగింది. సానా సతీష్ వెంట ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కాకినాడ తెలుగుదేశం ఇంచార్జ్ నవీన్, పేరాబట్టుల రాజశేఖర్‌లు ఉన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

### పాల్గొన్న మాజీ మంత్రి కె.ఎస్ జవహర్

కొవ్వూరు (చైతన్యరథం): కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామంలోని లూథరన్ చర్చ్‌లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , మాజీ మంత్రి కె.ఎస్ జవహర్. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు ఆత్కూరి రాంబాబు, మెరిపే వెంకట్రావు, కొడమంచిలి గోపి, సంఘ పెద్దలు, టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# రైతు చేతికి పగ్గాలు

- అందుకే సాగునీటి సంఘాల ఎన్నికలు
- మాజీ మంత్రి నెట్టెం రఘురామ్
- విజయవాడ రైతు శిక్షణా కేంద్రంలో ఎన్నికలు
- సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

[illegible]

## గొర్రెల బాధితులకు అండగా జంగా

[illegible]



# ఇది మానవీయ ప్రభుత్వం

- విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టీకరణ
- రూ.31.91 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

[illegible]




# ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం తథ్యం

- ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ స్పష్టీకరణ

[illegible]

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- సీఎం చంద్రబాబు పాలనలో విస్తృతంగా పరిశ్రమల ఏర్పాటు
- మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ స్పష్టీకరణ
- ఇబ్రహీంపట్నంలో జాబ్ మేళా ప్రారంభించిన ఎమ్మెల్యే

[illegible]




[illegible]

# టీడీపీ హయాంలోనే వైద్యానికి అధిక ప్రాధాన్యం

- నుడా చైర్మన్ కోటంరెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్ స్పష్టీకరణ
- పేదలకు అందుబాటులో బోన్ డెన్సిటీ టెస్ట్
- మెడికల్ క్యాంపుల్లో ఇదే తొలిసారి
- ఇక ప్రతి డివిజన్‌లోనూ వైద్యశిబిరాలు
- డివిజన్ ఇన్‌చార్జిలకు పిలుపు





నెల్లూరు (చైతన్యరథం): నుడా పరిధిలోని ప్రతి డివిజన్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి డివిజన్ ఇంచార్జ్‌లకు పిలుపునిచ్చారు. సిటీ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో.. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా మెడికల్ టెస్టు చేయించాలని సూచించారు. రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి జకీర్ ఆధ్వర్యంలో రెయిన్బో హాస్పటల్ సౌజన్యంతో కోటమిట్టలోని షాది మంజిల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారు.. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాకీర్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. మెడికల్ క్యాంపులకు వచ్చిన ప్రజలకు రెయిన్బో డాక్టర్లు పరీక్షలు నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారని వెల్లడించారు. ప్రతి డివిజన్లో ఇలాంటి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తే నిరుపేదలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. మంత్రి నారాయణ ఆధ్వర్యంలో ఇప్పటికే నారాయణ హాస్పిటల్ వైద్యులు పలుచోట్ల మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. రెయిన్బో హాస్పిటల్‌లో ఎన్టీఆర్ వైద్య సేవలను అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. నెల్లూరు నగరంలోని కోటమిట్ట షాదీ మంజిల్‌లో టీడీపీ మైనార్టీ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాఫర్ షరీఫ్ సౌజన్యంతో రెయిన్బో ఆసుపత్రి మెడికల్ క్యాంపు

నామమాత్రంగా కాకుండా బృహత్తరంగా నిర్వహించారని ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు షేక్‌అబ్దుల్ అజీజ్ చెప్పారు. మెడికల్ క్యాంపులలో బోన్ డెన్సిటీ టెస్ట్ పెట్టడం ఇదే తొలిసారి అన్నారు. వివిధ వైద్యుల ద్వారా దాదాపు 500 మంది మెడికల్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకున్నారన్నారు. రెయిన్‌బో ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవ అమలులో ఉంది. గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడి వెళ్ళిపోయిన ఆసుపత్రుల యాజమాన్యాలు తిరిగి ఎన్టీఆర్ వైద్య సేవ లో నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. టీడీపీ ప్రభుత్వంలో విద్య వైద్యానికి తొలి ప్రాధాన్యత ఇస్తాం.కార్యక్రమంలో మైనుద్దీన్, కువ్వారప బాలాజీ,ఉస్మాన్, రబ్బాని, నౌషాద్, ఇంతియాజ్, జాఫర్, అజీజ్ మౌలానా, అష్రాఫ్, శ్రీదేవి, గౌనుస్నిస, జమీర్, రేష్మ, హఫీజ్, షిరిన్, సుష్మా సింగ్, దస్తగిరి, స్థానిక టీడీపీ నేతలతో పాటు రెయిన్బో హాస్పిటల్ డాక్టర్లు పాల్గొన్నారు.



తిరుపతి జిల్లా పర్యటన కోసం

## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న మంత్రి పార్థసారథి

తిరుపతి (చైతన్యరథం): తిరుమల తిరుపతి రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, గృహ నిర్మాణ శాఖ డిఈ శ్రీరాములు పుష్ప గుచ్చాలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం మంత్రి తిరుమలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్ళారు. మంత్రి సోమవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి (చైతన్యరథం): ఆరోగ్య సమస్యలతో వైద్యం చేయించుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నవారికి సీఎం సహాయ నిధి ఆసరాగా నిలుస్తుందని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. అమరావతి గ్రౌండ్స్ టీడీపీ కార్యాలయంలో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నియోజకవర్గ పరిశీలకులు గంగోదు నాగేశ్వరరావుతో కలసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య సమస్యల కారణంగా చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న 9 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయ్యేవిధంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని లబ్ధిదారులకు 19, 68,731/- చెక్కులు అందించారు. చెక్కులు అందజేసి కుటుంబానికి ఆసరాగా నిలిచినందుకు సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి

- ఎమ్మెల్యే కార్యాలయంలో కోలాహలం



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు రూరల్ 29వ డివిజన్‌కు చెందిన నవీన్ రెడ్డి, గీతాకృష్ణ రూపొందించిన గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్‌లను నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదివారం సాయంత్రం నెల్లూరు నగరంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్కటి క్యాలెండర్‌ను రూపొందించారని అభినందించారు. ప్రతి డివిజన్లో నాయకులు ప్రజలతో మమేకమై అందుబాటులో ఉండాలన్నారు. గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం అద్భుతంగా సాగుతోందన్నారు. అనంతరం 29వ డివిజన్ కు చెందిన యువనేత నవీన్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హ్యాట్రిక్ విజయం వెనక కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. చరిత్రలో శ్రీరాముడికి లక్ష్మణుడు లాగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నిరంతరం అన్న శ్రీధర్ రెడ్డి వెనక అండదండగా ఉన్నారన్నారు. టిడిపి నాయకులు గీతా కృష్ణ మాట్లాడుతూ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గడపగడప కార్యక్రమంకు పెద్ద ఎత్తున స్పందన లభిస్తోందని భవిష్యత్తులో కూడా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఈ క్యాలెండర్లను రూపొందించామని రూరల్ నియోజకవర్గం లో గడపగడపకు వీటిని పంపిణీ చేస్తామని తెలియజేశారు. టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ కనుపర్తి గంగాధర్, టిడిపి 29వ డివిజన్ ఇంచార్జ్ గుద్దేటి చెంచయ్య, టిడిపి మైనార్టీ అధికార ప్రతినిధి అస్లాం, నారాయణరెడ్డి నరేందర్ రెడ్డి రవి కుమార్ రెడ్డి మౌలాలి షాజహాన్ శివ గోవర్ధన్ చంద్ర, వెంగ బాబు, కృష్ణ , మస్తాన్ వలి, దస్తగిరి, వినయ్, రజిని తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో నారాయణ సంస్థలే గ్రేట్

- సన్మాన సభలో

విద్యాసంస్థల అధ్యాపకులు

నెల్లూరు (చైతన్యరథం):విద్యారంగంలో నారాయణ విద్యాసంస్థలకు ఒక బ్రాండ్‌ను క్రియేట్ చేశామని.. ఎప్పటికీ ఆ బ్రాండ్ హై రేంజ్‌లోనే ఉంటుందని విద్యాసంస్థల అధ్యాపకులు అన్నారు. నాలుగు దశాబ్దాలుగా పోటీ పరీక్షల్లో తమ స్థానం పదిలంగానే ఉంటోందని.. మెరుగైన ర్యాంకులు సాధిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.. నీట్ 2024లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను నారాయణ మెడికల్ కాలేజ్ అడిటోరియం హాల్‌లో ఘనంగా సన్మానించారు.. దేశంలోని ప్రతిష్టాత్మకంగా మెడికిల్ కాలేజీల్లో సీట్లు పొందిన వారందరూ నారాయణ కాలేజీలో చదివిన వారే ఉంటడం మన గర్వకారణమన్నారు.. 2024 నీటోట్‌లో దాదాపు 350 మంది విద్యార్థులకు మెడికల్ సీట్లు వచ్చాయన్నారు.. ఉత్తమ బోధన, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మెటీరియల్, నిరంతర పర్యవేక్షణతోనే ఇదంతా సాధ్యమైందన్నారు.. అసాధారణ ఫలితాలను, ఇంకెవ్వరూ సాధించలేని విజయాలను ఒక్క నారాయణ మెడికల్ కాలేజీ సాధిస్తుందని చెప్పడానికి గర్వంగా ఉందని ఆయన వెల్లడించారు.. అనంతరం విద్యార్థినీలు నిర్వహించిన డ్యాన్సులు అందరికీ ఆకట్టుకున్నాయి.. మాస్ డ్యాన్స్‌లు, అదరగొట్టే స్టెప్‌లతో విద్యార్థులు హోరెత్తించారు.



# రాబోయే రోజుల్లో అందరికీ సముచిత ప్రాధాన్యం

◆పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హామీ

కడప (చైతన్యరథం): రాబోయే రోజుల్లో అందరికీ సమచిత ప్రాధాన్యం కల్పిస్తామని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. కడప నగరంలోని మేడా కళ్యాణ మండపంలో ఆదివారం బలిజ, కాపు, ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కాపు, బలిజ, ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సన్మాన సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి కందుల దుర్గేష్, విశిష్ట అతిథిగా నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ప్రపంచ దేశాల్లోనే సమర్ధ ముఖ్యమంత్రిగా పేరొందిన చంద్రబాబు నాయుడు కేబినెట్‌లో మంత్రిగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఎక్కడ నెగ్గాలో కాదు .. ఎక్కడ తగ్గాలో తెలిసిన వ్యక్తి ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అని ప్రశంసించారు.

కాపు, బలిజ ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాయలసీమలో దళితులు, వెనుకబడిన వర్గాలు, కాపులు, బలిజలు ఇలా అందరికీ సముచిత స్థానం కల్పించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సందర్భంగా దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు ఔన్నత్యాన్ని విశ్వ వినువీధుల్లో వినిపించిన సాహితీ సమరాంగ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయల గురించి మంత్రి ప్రస్తావించారు. సంగీత సామ్రాజ్యంలో మకుటం లేని మహారాజుగా వెలుగొందిన ద్వారపు వెంకటస్వామి నాయుడు, దేశంలో క్రికెట్ రంగంలో మొట్టమొదటి క్రికెటర్‌గా పేరొందిన సీకే నాయుడు, తన కళ్ళల్లోనే అద్భుతంగా నవరసాలను పలికించగలిగిన అభినయశ్రీ మహానటి సావిత్రి, విశ్వనట చక్రవర్తిగా కీర్తి పొందిన నటులు ఎస్వీ రంగారావు, భారతదేశ వ్యాప్తంగా పేరొందిన కటారి రాందాస్, వ్యాపార రంగంలో పేరుగాంచిన భాస్కర లక్ష్మీనారాయణ శెట్టి, కాపు కులానికి చిహ్నంగా ఉద్భవించిన వంగవీటి మోహన రంగా, సినిమా రంగంలో ఉద్దండుడుగా కీర్తిగాంచిన మెగాస్టార్ చిరంజీవి తదితరుల ప్రస్థానాన్ని మంత్రి దుర్గేష్ వివరించారు. కాపు, బలిజ సామజిక వర్గాలకు చెందిన వీరందరిని ఆదర్శంగా తీసుకొని ప్రతిఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్రంలో నాటి దుర్మార్గ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పవన్‌కళ్యాణ్ సీట్ల పంపకాల్లో ముందుకెళ్ళిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఈ క్రమంలో ఆయన చేసిన త్యాగాలను మంత్రి దుర్గేష్ వివరించారు. ఎక్కడ నెగ్గాలో కాదు ఎక్కడ తగ్గాలో తెలిసిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి వెన్నుముకగా ఏ విధంగా నిలిచారన్న విషయాన్ని మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు. సమైక్య శక్తిగా ముందుకు వెళ్దామని రాబోయే రోజుల్లో అందరికీ సమచిత ప్రాధాన్యం కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రావడం ఒక్కోసారి లేట్ అవ్వచ్చు కానీ రావడం పక్కా అనే సినిమా డైలాగును ఉదహరిస్తూ సభికులను మంత్రి దుర్గేష్ ఉత్సాహపరిచారు. తనకు ఎమ్మెల్యేగా, పర్యాటక శాఖ మంత్రిగా అవకాశం రావడానికి కారణం పవన్ కళ్యాణ్ అని తెలుపుతూ ప్రపంచ దేశాల్లోనే సమర్థ ముఖ్యమంత్రిగా పేరుగాంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో మంత్రిగా ఉండటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప






ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని సుసంపన్నం చేస్తారని తెలిపారు. ఏదైనా సమస్యతో సెక్రటేరియట్ లోని తన పేషీకీ వచ్చిన వారందరి సమస్యలు పరిష్కరిస్తున్నానని మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, పేదల కంట కన్నీరు రాకుండా చూసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. ఊరు వాడ తిరుగుతూ నూటికి నూరు శాతం ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన నిబద్ధత కలిగిన ప్రతి ఒక్క నేతకు పేరుపేరున మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. గడిచిన ఐదేళ్లలో ప్రజాస్వామ్యం ఖూనీ అవ్వడం చూసామని, ప్రస్తుతం ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మంత్రి దుర్గేష్ తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని అన్నారు. త్వరలోనే పర్యాటక కేంద్రాలుగా గండికోట, సిద్ధవటంను మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్ల కాలంలో రాయలసీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. రాయలు ఏలిన రతనాలసీమలో పర్యాటకాన్ని వృద్ధి చెందించి స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాటి కాలం చెరువులు, బావులు, అవశేషాలను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ప్రత్యేకించి గండికోట, సిద్ధవటం లాంటి ప్రాంతాలను పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. త్వరలోనే సూర్యలంకను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు నిధులు మంజూరైన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, కాపు కార్పొరేషన్ చైర్మన్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ తనయుడు నాగరాజు, బలిజ సంఘం నేతలు హరిప్రసాద్, శ్రీనివాసులు, రాయలసీమ నేతలు ఏ.శ్రీనివాసులు, నాగేంద్ర, దుర్గా మల్లికార్జున్, జనసేన జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, కృష్ణ, కాపు జేఏసీ కన్వీనర్ దాసరి రాము, చిత్తూరు జిల్లా మహిళా నేత కీర్తన, అన్ని జిల్లాల నుంచి తరలివచ్చిన కాపు, బలిజ సంఘం నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీ కెనాల్ రైతులకు నీరందించేందుకు కృషి

◆ మంత్రి నిమ్మల రామానాయుడు హామీ

చెన్నూరు (చైతన్యరథం): కేసీ కెనాల్ ఆయకట్టు పరిధిలోని రైతులకు రెండవ పంటకు గాను రైతుల వినతి మేరకు నీటిని వదిలేందుకు కృషి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు భరోసా ఇచ్చారు. కడపలో ఆదివారం ఏర్పాటైన బలిజ ,కాపు సంఘాల ఆత్మీయ సమ్మేళన సమావేశానికి అతిథిగా హాజరైన మంత్రి నిమ్మల రామానాయుడికి కమలాపురం నియోజకవర్గం 6 మండలాల నుంచి వచ్చిన రైతులు, నాయకులు కేసీ కెనాల్‌కు సంబంధించి పలు రకాల పనులు చేయాలని ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా కేసీ కెనాల్ ఆయకట్టు పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో దెబ్బతిన్న ఉపకాలవల నిర్మాణం చేపట్టాలని, రెండో పంటకు నీటి విడుదలకై మైలవరం నుంచి నీరు విడుదలైనప్పటికీ ఫిబ్రవరి నెల అనంతరం ఒక నెల అదనంగా నీటిని వదిలెందుకు చర్యలు తీసుకోవాలని కమలాపురం నియోజకవర్గంలోని పలు మండలాలు నాయకులు, ప్రజాప్రతినిధులు మంత్రిని కోరారు . .అందుకు ఆయన స్పందించి నీటిని విడుదల చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు .అలాగే కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా కృష్ణ చైతన్య రెడ్డి కేసీ కెనాల్ పనుల కోసం ఆయన తయారుచేసిన ప్రతులను మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి ,మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి ,దేశం నాయకులు ఆకుల చలపతి ,పి సుదర్శన్ రెడ్డి ,చెన్నూరు నీటి సంఘం అధ్యక్షుడు గోదిన శ్రీనివాసులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేశంలో మొదటిసారిగా డ్రిప్ తీసుకొచ్చింది చంద్రబాబే

◆రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టీకరణ

◆రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ల పంపిణీ

◆చంద్రబాబు వచ్చాకే మళ్లీ రైతులకు పండుగ వచ్చింది: పరిటాల శ్రీరామ్

రాప్తాడు (చైతన్యరథం): రాష్ట్రానికి డ్రిప్, స్ప్రింక్లర్లను మొట్టమొదట తీసుకొచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాప్తాడు నియోజకవర్గానికి మళ్లీ పెద్దఎత్తున డ్రిప్, స్ప్రింక్లర్లను మంజూరు చేశారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో వీటిని రైతులకు పంపిణీ చేసే కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. ఆదివారం చెన్నేకొత్తపల్లి వద్ద జరిగిన ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఏపీఎంఐపీ అధికారులు, కంపెనీ ప్రతినిధులు, స్థానిక టీడీపీ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలకు చెందిన రైతులకు ఇక్కడ డ్రిప్పు, స్ప్రింక్లర్లు పంపిణీ చేశారు. దీనిపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఐదేళ్ల తర్వాత మళ్లీ రైతు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. అందుకే రైతుల కళ్లలో ఆనందం కనిపిస్తోందన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొని ఉన్న సాగునీటి వనరులతో పంటలు సాగు చేస్తున్న రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు ఎంతగానో



ఉపయోగపడుతున్నాయన్నారు. ఆ రోజుల్లోనే ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు అనంతపురం జిల్లా రైతుల కష్టాలు ప్రత్యక్షంగా చూశారన్నారు. సింగపూర్ వెళ్లినప్పుడు అక్కడ టెక్నాలజీ చూసి తొలిసారి తెలుగు రాష్ట్రాలకు డ్రిప్, స్ప్రింక్లర్లు తీసుకొచ్చారన్నారు. అయితే గత వైసీపీ ప్రభుత్వంలో డ్రిప్, స్ప్రింక్లర్లు రైతులకు సరిగా ఇవ్వకపోవడంతో వందల కోట్ల రూపాయల పంటలు నష్టపోయారన్నారు. మళ్లీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు ఇస్తున్నామన్నారు. 5 ఎకరాల వరకు ఉన్న రైతులకు 90శాతం సబ్సిడీ ఇస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే చెన్నేకొత్తపల్లి మండలంలో 420 మందికి, కనగానపల్లి మండలంలో 318 మందికి, రామగిరి మండలంలో 127 మంది రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందిస్తున్నామన్నారు. ఇవాళ ఒక్కరోజే 60 మంది రైతుల సంబంధించి 73.8 హెక్టార్లకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందిస్తున్నట్టు వివరించారు. మొత్తం దీని విలువ 58లక్షల 63వేలు కాగా.. ప్రభుత్వవారు మంజూరు చేస్తున్న రాయితీ 48లక్షల 48వేలు ఉంటుందని.. రైతులు చెల్లించాల్సిన మొత్తం 13లక్షల 88వేలు మాత్రమేనన్నారు. త్వరలో 10ఎకరాల రైతులకు కూడా 90శాతం సబ్సిడీతో డ్రిప్ సౌకర్యం కల్పించేలా చూడాలని ముఖ్యమంత్రిని, వ్యవసాయ శాఖా మంత్రిని కోరినట్టు చెప్పారు. ఈ డ్రిప్పు, స్ప్రింక్లర్లు పార్టీలకతీతంగా అందిస్తున్నామని.. రైతుల్లో పార్టీలు చూడమన్నారు. కానీ ఎవరైనా అనర్హులు తీసుకుంటే కచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు.

అనంతరం ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఐదేళ్ల తర్వాత డ్రిప్పు, స్ప్రింక్లర్ల పంపిణీతో రైతుల కళ్లలో ఆనందం చూస్తున్నామని.. ఇప్పుడు అసలైన పండుగ కనిపిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాలను ఒక విధంగా చూస్తే.. అనంతపురం జిల్లాను మాత్రం ప్రత్యేకంగా చూశారన్నారు. అందుకే గత టీడీపీ ప్రభుత్వంలో 10 ఎకరాలు ఉన్న రైతులకు కూడా 90 శాతం సబ్సిడీతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందక రైతులు కర్ణాటక ప్రాంతం నుంచి తెచ్చుకున్నారని.. మరికొంత మంది సెకండ్ హ్యాండ్ వాటిని తక్కువ రేట్లకు కొని తెచ్చుకున్న పరిస్థితులు చూశామన్నారు. కానీ ఇప్పుడు చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కాగానే రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు పెద్ద ఎత్తున మంజూరు చేస్తున్నారన్నారు. దీనిని బట్టే రైతులకు మంచి చేసే ప్రభుత్వం ఏది.. రైతులకు మంచి చేసే నాయకుడు ఎవరో అర్థమవుతోందన్నారు. రైతులంతా ఉన్న నీటిని, ప్రభుత్వ సహకారాన్ని తీసుకుని.. వ్యవసాయం అంటే భారం కాదు.. అది సిరులు కురిపించే వృత్తి అన్నది మరోసారి నిరూపించాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.